10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
తెలంగాణ రౌండప్
మంగళవారం 19 నవంబర్ 2024 పేజీలు 8




గత జూలైలో కూల్చివేసిన ప్రణీత్ అక్రమ నిర్మాణం.. ఫైల్..



మే 15న గాగిల్లాపూర్‌లో కూల్చిన రెండవ బిల్డింగ్.. ఫైల్ ఫోటో..




# ముడుపులు ముట్టే వరకే చర్యలా..? సంతృప్తి చెందితేనే పనులా..?

## మున్సిపల్ అధికారుల బరితెగింపు విధులు.. అక్రమ నిర్మాణ దారులకు వరంగా మారిన వైనం..




గాగిల్లాపూర్‌లో గత మే 15న మున్సిపల్ కూల్చివేసిన అక్రమ నిర్మాణం..ఫైల్..




అప్పుడు కూల్చినదే.. అధికారుల సహకారంతో దర్జాగా మళ్లీ నిర్మాణం..

మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,
పెన్ పవర్, నవంబర్ 18:

లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ మున్సిపాలిటీలపై పర్యవేక్షణ లేమితో.. దుండిగల్ మున్సిపల్ అధికారులు బరితెగించి విధులు నిర్వర్తిస్తున్నారు.. గాగిల్లాపూర్‌లో రెండు అక్రమ కట్టడాలు.. మల్లంపేట్‌లో ప్రణీత్ బిల్డర్స్‌కి చెందిన అక్రమ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా చర్యలు శూన్యం..! గత మే 15 గాగిల్లాపూర్‌లో కూల్చివేతలు..! గత జూలై నెలలో మల్లంపేట్ ప్రణీత్ నిర్మాణాన్ని కూల్చివేసిన అక్రమ కట్టడాల్లో మళ్ళీ పనులు చేస్తున్నారని..! మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ, టిపిఎస్ సంజునా దృష్టికి "పెన్ పవర్" వార్తా కథనాలతో తీసుకెళ్ళినా..! సహాయ సహకారాలు అందిస్తున్నారే కానీ చర్యల్లేవు.. తీసుకున్న ముడుపులకు న్యాయం చేస్తున్నారని స్థానికులు వ్యంగ్యంగా విమర్శించే వారూ లేకపోలేదు.. పర్మిషన్‌లు తీసుకున్నా..! తీసుకోకపోయినా పట్టించుకోరని ఆరోపిస్తున్నారు.. మరోవైపు మల్లంపేట్ ఖాజిపల్లి రోడ్డులో బిల్డర్ సిటీ రామారావు అనుమతులు తీసుకున్నారని చెబుతున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది, అనుమతుల కాపీ మాత్రం గోప్యంగా ఉంచడం విశేషం..




కూల్చివేసిన నిర్మాణాన్ని మళ్ళీ అధికారుల సౌజన్యంతో నిర్మాణం పూర్తి.. తాజా చిత్రం..

- గాగిల్లాపూర్ ఇండస్ట్రియల్ మ్యాన్ ఫ్యాక్షర్ జోన్‌లో అనుమతుల్లేని కమర్షియల్ కట్టడాలు..
- గత మేలో కూల్చివేసిన అక్రమ కట్టడాలు.. మళ్ళీ నిర్మించి రంగులు వేస్తున్నా..! చర్యలు శూన్యం..!
- మల్లంపేట్‌లో "ప్రణీత్ బిల్డర్స్" అక్రమ నిర్మాణానికి సెక్రటేరియట్ నుండి సిఫార్సులట..
- ప్రణీత్ బిల్డర్స్ రెండు నెలలుగా మళ్ళీ యధేచ్ఛగా పనులు.. పట్టించుకోని మున్సిపల్ అధికారులు..
- సెక్రటేరియట్ నుండి సిఫార్సులు ఉన్నాయంటూ బుకాయిస్తున్న అధికారులు..?
- మల్లంపేట్ "సీటీ రామారావు" అనే వ్యక్తి అక్రమ సెల్లార్‌తో అదనపు అంతస్తులు.. చర్యలు నిల్..
- అనుమతులు గోప్యంగా ఉంచుతున్న టౌన్‌ప్లానింగ్.. అధికారులే అక్రమనిర్మాణాలు ప్రోత్సహిస్తున్న వైనం..
- కూల్చివేసిన అక్రమ కట్టడాల్లో మళ్ళీ పనులు..! లక్షల్లో దండుకుంటున్నట్లు సమాచారం..?

-2లో

# గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు బయటపెట్టలేదు?



- బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామన్న మంత్రి
- ప్రతిపక్షంగా మంచి సూచనలు ఇస్తే తీసుకుంటామని వ్యాఖ్య
- తమ ప్రభుత్వం ఏ పనినీ కక్షపూరితంగా చేయడం లేదని వెల్లడి

-3లో

# రేవంత్ రెడ్డిది కొడంగల్ కాదు.. వలస వచ్చారు



- నియోజకవర్గ ప్రజలపై రేవంత్ కక్ష కట్టారన్న అరుణ
- లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- పేదల ఉసురు పోసుకున్న కేసీఆర్ ఇంటికి పోయారని వ్యాఖ్య

-3లో

# ముడుపులు ముట్టే వరకే చర్యలా..? సంతృప్తి చెందితేనే పనులా..?










## గత మే 15న గాగిల్లాపూర్ రెండు అక్రమ నిర్మాణాల కూల్చివేతల ఫోటోలు

## చీటీ రామారావు అక్రమ సెల్లార్, సెట్‌బ్యాకులు గోల్..



దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్ ఖాజిపల్లి రోడ్డుకు, సర్వే నెంబర్ 272లో మున్సిపాలిటీలో "స్టిల్ట్+5" అంతస్తులకు రెసిడెన్షియల్ అనుమతులు తీసుకున్నారు.. అయితే పర్మిషన్‌లో స్పష్టంగా సెట్‌బ్యాకులు మీటర్లలో పేర్కొన్నారు.. స్థలం ఎగుడుదిగుడుగా ఉండటంతో సదరు నిర్మాణ దారుడు సెల్లార్‌గా నిర్మాణం చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.. మరోవైపు సెట్‌బ్యాకులు కూడా పూర్తిగా లేవని స్పష్టమవుతుంది.. అనుమతుల ప్రకారం "ఫ్రంట్ సైడ్ 7.50 మీటర్లు, రేర్ 3.50 మీటర్లు, సైడ్-1= 3.64 మీటర్లు, సైడ్-2=3.56 మీటర్లుగా పేర్కొన్నారు.. ప్రమాదాలు సంభవిస్తే సదరు నిర్మాణంతో పాటు పక్కనే ఉన్న పలు రెసిడెన్షియల్ భవనాలకు ప్రమాదం చుట్టుకునే అవకాశం ఉంది.. ఎక్కడా నిబంధనలు పాటించకుండా నిర్మాణం చేపడుతున్నారు.. సంబంధిత నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని, బిల్డర్‌పై కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## కూల్చివేసిన కట్టడాలకు.. పైపై మెరుగులు..

దుండిగల్ మున్సిపాలిటీ 28వ వార్డు చర్చి గాగిల్లాపూర్ సర్వే నెం.217 ఇండస్ట్రియల్ మ్యాన్ ఫ్యాక్షర్ జోన్‌లో నిర్మించిన రెండు అక్రమ కట్టడాలను ఈ ఏడాది మే 15న మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ ఆదేశాలతో కూల్చివేశారు.."పెన్ పవర్" దినపత్రికలో వచ్చిన వరుస కథనాలకు మున్సిపల్ అధికారులు పలుమార్లు పాక్షిక కూల్చివేతలు చేపట్టినప్పటికీ..! 2024 మే 15న భారీగా కూల్చివేతలు చేపట్టారు.. ఒక జేసిబితో సహా, అదనంగా బ్రేకర్‌లతో స్లాబులను, గోడలను, స్లాబులను దారుణంగా కూల్చివేసిన మున్సిపల్ అధికారులు.. 6 నెలల వ్యవధి అనంతరం కూల్చివేసిన అక్రమ కట్టడాల్లో దర్జాగా మళ్ళీ నిర్మాణ పనులు చేపడుతుండగా కమిషనర్, టిపిఎస్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారు.. ఈ కట్టడాల వ్యవహారాన్ని జర్నలిస్టు పేరుతో ఓ వ్యక్తి కట్టుబడిని కాంట్రాక్ట్ తీసుకున్నట్లు సమాచారం.. సదరు వ్యక్తే అందరినీ మేనేజ్ చేసి, మున్సిపల్ అధికారులకి భారీ మొత్తంలో ముడుపులు ముట్ట చెప్పినట్లు సదరు నిర్మాణదారుడే చెప్పడం విశేషం..

- మొదటి పేజి తరువాయి

అధికారులు ఒకసారి కూల్చివేసిన అక్రమ కట్టడాలను.. మళ్ళీ ఎలా నిర్మించుకోవాలో దుండిగల్ మున్సిపల్ అధికారులను అడిగితే పరిష్కారం చూపుతారాని పలువురు ఎద్దేవా చేస్తున్నారు.. అక్రమ నిర్మాణాలను నిర్మించుకోవడం ఇంత సులభమా అనిపిస్తుంది..! అయితే షరతులు మాత్రం వర్తిస్తాయని చెప్పకనే చెబుతున్నారు.. అక్రమ కట్టడాల్లో దుండిగల్ మున్సిపాలిటీ ఎప్పుడూ ముందంజలోనే ఉంటుంది అనడంలో అతిశయోక్తి కాదు సుమీ..! ఒకసారి కూల్చివేశారంటే ఇక భేరాలే ఆతర్వాత పనులు చేపట్టినా చర్యలు ఉండవు..హా అక్రమం ఏదైనా సక్రమం చేయడానికే టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు..! దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్‌లో గత మే 15న రెండు అక్రమ కట్టడాలపై మున్సిపల్ అధికారులు చేపట్టిన భారీ కూల్చివేతలు, కేవలం బెదిరింపుల కూల్చివేతలే నని నిరూపిస్తున్నారు.. అక్రమ నిర్మాణ దారులకు కమిషనర్,టిపిఎస్ అండగా ఉంటూ గాగిల్లాపూర్, మల్లంపేట్‌లో కూల్చివేసిన కట్టడాల్లో మళ్ళీ పనులు చేసుకునే సౌలభ్యం కల్పిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. అక్రమ నిర్మాణ దారులు అధికారులకు సవాల్ విసురుతున్నా.. అధికారులు కూల్చివేసిన అవే కట్టడాలను 6 నెలల తర్వాత యధేచ్ఛగా మళ్ళీ నిర్మించడం విశేషం.. ఇండస్ట్రియల్ మ్యాన్ ఫ్యాక్షర్ జోన్‌లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమ సెల్లార్‌తో కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తుంటే..! మల్లంపేట్ ప్రణీత్ బిల్డర్ ఐదంస్తుల అక్రమ నిర్మాణంలో దర్జాగా పనులు చేస్తున్నారు..

## అక్రమం అంటూ కూల్చివేశారు.. ఇప్పుడు సక్రమం ఎంటి కమిషనర్ సారూ..?

మల్లంపేట్ మాదాసు కాలనీలో "ప్రణీత్ బిల్డర్స్" సుమారు 500 గజాల్లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, చేపడుతున్న అక్రమ కట్టడాన్ని గత జూలై 3న దుండిగల్ మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణం అంటూ కూల్చివేశారు.. గ్యాస్ కట్టర్‌లతో స్లాబులను కింద పేడేశారు.. దృఢత్వం కోల్పోయిన అక్రమ నిర్మాణాన్ని మళ్ళీ నిర్మిస్తుంటే.. దుండిగల్ మున్సిపల్ అధికారులు వార్తలు వచ్చినా చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.. కుటుంబ సర్వేల పేరుతో ఇదే అదనుగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు.. సీఎంవో కార్యాలయం నుండి సిఫార్సులు ఉన్నాయని, ప్రశ్నించిన వారికి మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పడం గమనార్హం.. కూల్చివేతల పేరుతో సంబంధిత అధికారులు లక్షల్లో ముడుపులు స్వీకరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.. ఒకసారి అక్రమం అంటూ కూల్చివేసిన అవే నిర్మాణాలు మళ్ళీ నిర్మించడం వెనుక కమిషనర్, టిపిఎస్ హస్తం ఉన్నట్లు చర్యలు లేని వారి విధులకు బలం చేకూరుస్తుంది..

# కలిసికట్టుగా ఉంటేనే ఏదైనా సాధించగలం

## జాతీయ బి.సి. సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీమాన్ తిరుత్తోమాల మురళిధరస్వామి..

**హైదరాబాద్, పెన్ పవర్, నవంబర్ 18,** దేశ బి.సి. కమ్యూనిటీల సంక్షేమమంతా ధీటుగా, తెలంగాణ రాష్ట్ర చాత్తాద శ్రీ వైష్ణవ కమ్యూనిటీ సంక్షేమం కోసం అర్హతగల వారికి ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలను, ఇతర సౌకర్యాలను అందేవిధంగా కృషి చేయాలని జాతీయ బి. సి. సంక్షేమ సంఘ%శీ% ఉపాధ్యక్షులు శ్రీమాన్ తిరుత్తోమాల మురళిధరస్వామిని కోరారు.

ధార్మిక చాత్తాద శ్రీ వైష్ణవ సమైక్య వేదిక అధ్యక్షుడు. శ్రీ తోమాల. కొండస్వామి, శ్రీ.తోమాల. వేణు, కోశాధికారి, మరియు శ్రీ వెంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవాసమితి బాధ్యులు శ్రీ. టి. నరసింహం, శ్రీ దాశరథి వెంకట రమణ.ఈ సందర్భంగా హైదరాబాద్ సైనిక్ పురి లో జరిగిన ఓ కార్యక్రమంలో శ్రీమాన్ తిరుత్తోమాల మురళిధరస్వామి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర చాత్తాద శ్రీ వైష్ణవ కమ్యూనిటీ సంక్షేమం కోసం కృషి చేయాలనీ వారు ఆయనను కోరారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ.....

మన కమ్యూనిటీ కొరకు ప్రభుత్వపరంగా సాధించుకోవడానికి మన కమ్యూనిటీ భగవధ్ బంధువులు ఐక్యతతో కలిసికట్టుగా ప్రభత్వంపై ఒత్తిడి తేవడంతో మాత్రమే సాధ్యమని, దానికి మన కమ్యూనిటీ నందు ఉన్న సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఐక్యకార్యాచరణ వేదిక ద్వారా మాత్రమే మన సాధించగలమని, దానికి రాష్ట్ర కార్యాచరణ ఐక్యవేదిక ద్వారా కృషి చేస్తానని దానికి అందురూ సహృదయంతో సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీమాన్. శ్రీపెరుంబూదూరి. వెంకటస్వామి, మాజీ. యం. పి. పి, కేసముంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర వ్యాప్తంగా.. బస్ డిపోలముందు ధర్నా..

## ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని సీఐటియు డిమాండ్..

## ధర్నా జయప్రదం చేయాలని కుత్బుల్లాపూర్ మండలం సీఐటియు కార్యదర్శి లక్ష్మణ్ పిలుపు..

## జీడిమెట్ల డిపోముందు కరపత్రాలు పంచిన కార్మిక నాయకులు కీలుకాని లక్ష్మణ్..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, నవంబర్ 18:** ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.. సిఐటియు ఆధ్వర్యంలో నేడు రాష్ట్రవ్యాప్తంగా బస్ డిపోల ముందు నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని, జీడిమెట్ల డిపో ముందు కామ్రేడ్స్ కరపత్రాలు పంచారు.. కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ 2019 డిసెంబర్ నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలని తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.. సామాజిక భద్రత పథకాలైన పిఎఫ్ ఎస్‌బిటి ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డ్ ఆఫ్ ట్రస్టీలను నియమించాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.. ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ మేరకు..! ఈ సమస్యల పరిష్కారానికై నేడు బస్ డిపోల ముందు జరగబోయే ధర్నాలను జయప్రదం చేయాలని కార్మిక సోదరులకు సీఐటియు పిలుపునిచ్చింది.. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్రీనివాస్ గీత మహేందర్ తదితరులు పాల్గొన్నారు



# గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు బయటపెట్టలేదు?

**హైదరాబాద్ పెన్ పవర్:**గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల క్రితం చేసిన సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు బయట పెట్టలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. కులగణనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దుతోందన్నారు. ప్రతిపక్షంగా మంచి సూచనలు ఇస్తే తాము స్వీకరిస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో కులగణన సర్వేను చేపట్టిందన్నారు. కులగణనపై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థం లేనివి అన్నారు. కులగణన శాస్త్రీయంగా చేస్తున్నట్లు చెప్పారు. మనిషి ఎక్స్‌రే మాదిరిగా సర్వే జరుగుతోందన్నారు. తమ ప్రభుత్వం ఏ పనిని కూడా కక్ష పూరితంగా చేయడం లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలోని నేతలు చేసిన అక్రమాలపై చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డిది కొడంగల్ కాదు.. వలస వచ్చారు: డీకే అరుణ

**హైదరాబాద్ పెన్ పవర్:**లగచర్ల ఘటన తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తోంది. తాజాగా ఈ అంశంపై డీకే అరుణ మాట్లాడుతూ, లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని గత 8 నెలలుగా గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని, ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. రేవంత్ రెడ్డి సోదరుడు అక్కడున్న రైతులను భయపెట్టారని, ఎలాగైనా భూములను గుంజుకుంటామని చెప్పారని మండిపడ్డారు. కలెక్టర్ పై దాడి ఘటన తర్వాత గ్రామాల్లోకి వచ్చిన పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది కొడంగల్ కాదని... వారు వలస వచ్చారని డీకే అరుణ చెప్పారు. రేవంత్ రెడ్డి సీఎం అయితే తమ నియోజకవర్గం బాగుంటుందని ప్రజలు గెలిపిస్తే... ఆయనేమో జనాలపై కక్ష కట్టారని దుయ్యబట్టారు. లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంతాలకు పోవద్దని, ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని సూచించారు. పేదల ఉసురు పోసుకున్న కేసీఆర్ ఇంటికి పోయారని... 11 నెలల సమయంలోనే మీరు పేదల ఉసురు పోసుకుంటున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి అహంకారాన్ని వీడాలని చెప్పారు. రైతులను ఒప్పించిన తర్వాతే భూములు తీసుకోవాలని అన్నారు.

# లగచర్లలోని పరిస్థితిని సీఎంకు నివేదిస్తం: తమ్మినేని వీరభద్రం

## ప్రజాస్వామ్య బద్ధంగా భూ సేకరణ జరగడం లేదు

## దీనిపై అఖిలపక్ష సమావేశం పెట్టండి




**హైదరాబాద్ పెన్ పవర్:** ఫార్మాసిటీకి సంబంధించి లగచర్లలో భూ సేకరణ ప్రజాస్వామ్య బద్దంగా జరగడం లేదని, దీనిపై అఖిలపక్ష సమావేశం పెట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇవాళ మీడియాతో ఆయన మాట్లాడారు.. ప్రభుత్వం ఏకపక్షంగా భూ సేకరణ చేయాలని చూస్తోందన్నారు. ' ఎన్నికల సమయంలో ఫార్మా సిటీ రద్దు చేస్తామని సీఎం రేవంత్ అన్నారు. జిల్లా కలెక్టర్ మీద జరిగిన దాడి తర్వాత లగచర్ల జైలు లాగా అయిపోయిందని అన్నారు.ప్రతి పక్షాలను సంఘటన ప్రదేశానికి వెళ్లడానికి అనుమతి ఇవ్వడం లేదు. ఏకపక్ష నిర్ణయాలతో గత ప్రభుత్వాలు చాలా నష్ట పోయాయి. ఈ నెల 21 న లగచర్ల ప్రాంతానికి వెళ్తాం. తర్వాత అక్కడి పరిస్థితిపై సీఎం కి నివేదిక ఇస్తాం. ఫోర్త్ సిటీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల ఎకరాలను సేకరిస్తామని చెబుతుంది. హైడ్రా , మూసీ , గ్రూప్ 1 విషయంలో ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంది. ' అని తమ్మినేని అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. మొత్తం కేటీఆర్, హరీష్ రావే చేశారన్న చక్రధర్ గౌడ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌పై గతంలో డీజీపీకి, జూబ్లీహిల్స్ ఏసీపీకి చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అలర్ట్ మెసేజ్ వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదుపై గతంలో రెండుసార్లు పోలీసులు విచారణ చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు తన ఫోన్ ట్యాప్ చేయించినట్లు ఫిర్యాదులో చక్రధర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మరోసారి విచారణకు రావాలని పోలీసులు ఆదేశించడంతో జూబ్లీహిల్స్ ఏసీపీ ముందు చక్రధర్ గౌడ్ విచారణకు హాజరయ్యారు. చక్రధర్ గౌడ్ వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించి జూబ్లీహిల్స్ పోలీసులు విచారణ చేపట్టారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కి చేరుకున్న చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ.. గతంలోనూ రెండు సార్లు పోలీసులు పిలిచి వివరాలు తీసుకున్నారని, ఈరోజు రావాలని పిలిచారని తెలిపారు. సిద్ధిపేటలో హరీష్ ఓడిపోతాడనే భయంతోనే తన ఫోన్ ట్యాప్ చేశాడని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రంగనాయక సాగర్ స్కామ్ బయటపెట్టానని చక్రధర్ గౌడ్ చెప్పుకొచ్చారు.

మూవీ ఇండస్ట్రీలో వారి ఫోన్ ట్యాపింగ్ కేటీఆర్ చేస్తే, పొలిటికల్‌గా హరీష్ రావు చేశాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద, సిట్ మీద తనకు నమ్మకం ఉందని చెప్పారు. హరీష్ రావుని పిలిచి విచారిస్తే ఫోన్ ట్యాపింగ్ కేసు మొత్తం బయటపడుతుందని, ఫోన్ ట్యాపింగ్ చేసిన వారిమీద చర్యలు తీసుకోవాలని చక్రధర్ గౌడ్ డిమాండ్ చేశారు.

## ఖమ్మంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు.. 960 కిలోల అల్లం వెల్లుల్లి పేస్ట్ సీజ్..



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ వ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలో ఎక్కడిక్కడ హెూటళ్లు, రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టి.. నాణ్యత పాటించని హెూటళ్లను సీజ్ చేస్తున్నారు. తాజాగా ఖమ్మంలో తనిఖీలు చేపట్టిన ఫుడ్ స్ఫటి అధికారులు భారీగా అల్లం వెల్లుల్లి పేస్ట్ ను సీజ్ చేశారు. ఖమ్మంలోని రిక్కా బజార్ లోని ఓ ఇంట్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు కల్తీ మ్యాజిక్ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో నిల్వ ఉంచిన అల్లం వెల్లుల్లి పేస్ట్ నాణ్యత లేక, దుర్వాసన వస్తున్నట్లు గుర్తించారు అధికారులు. ఈ తనిఖీల్లో సుమారు 960 కిలోల అల్లం వెల్లుల్లి పేస్ట్ ను సీజ్ చేశారు అధికారులు. ఇదిలా ఉండగా, ఇటీవల హైదరాబాద్ లో కూడా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహించిన వరుస తనిఖీల్లో భారీగా కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను సీజ్ చేశారు అధికారులు.

# : కడియం శ్రీహరిపై తాటికొండ రాజయ్య తీవ్ర విమర్శలు

**కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు**

**దళితబంధులో రాజయ్య మోసాలకు పాల్పడ్డారని కడియం ఆరోపణ**

**నిరూపించాలని తాటికొండ రాజయ్య సవాల్**





**హైదరాబాద్ పెన్ పవర్:** స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో ఇరువురు నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు కొనసాగుతున్నాయి. ధర్మసాగర్ మండలం దేవునూరి గుట్టల్లో అటవీ, రైతుల భూములను కడియం ఆక్రమించారని రాజయ్య ఆరోపించారు. తనపై చేసిన ఆరోపణలను సాక్ష్యాలతో నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని కడియం సవాల్ చేశారు. అదే సమయంలో, దళితబంధులో తాటికొండ రాజయ్య మోసాలను మీడియా ముందు నిరూపిస్తానని కడియం శ్రీహరి అన్నారు. తాను నిరూపిస్తే ఆయన రాజకీయాల నుంచి తప్పుకోవాలన్నారు. అక్రమాలు, అన్యాయాలపై చర్చకు రావాలని, ఆ తర్వాత మనిద్దరిలో ఎవరో ఒకరు స్టేషన్ ఘనపూర్ రాజకీయాల్లో ఉండాలని కడియం అన్నారు.

**కడియం సవాల్‌ను స్వీకరిస్తున్నానన్న రాజయ్య**

కడియం శ్రీహరి సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని రాజయ్య ఈరోజు తెలిపారు. కడియం స్థానికేతరుడని, ఆయన పర్వతగిరి నుంచి ఇక్కడకు వచ్చాడని, కాబట్టి ఆయనను అక్కడకు పంపించే వరకు తాను నిద్రపోనన్నారు. తాను వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, కానీ కడియం శ్రీహరి అసలు ప్రజానాయకుడే కాదన్నారు. ఆయన కేవలం రాజకీయ నాయకుడని వ్యాఖ్యానించారు.

తాను స్టేషన్ ఘనపూర్ ప్రాంతంలోనే పుట్టానని, ఇక్కడే పెరిగానని, ఇక్కడే తనను బొందపెడతారని, కానీ కడియం శ్రీహరిని ఎవరూ స్థానికుడిగా గుర్తించరన్నారు. ఆయనను ప్రజలు తప్పకుండా తరిమి కొడతారన్నారు. తాను నీతిమంతుడినని కడియం చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఆయనో అవినీతి తిమింగలమని మండిపడ్డారు. ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో కడియం శ్రీహరి రూ.100 కోట్లు ఖర్చు చేశారని తాటికొండ రాజయ్య ఆరోపించారు.

# సీఎం రేవంత్ వరంగల్ టూర్.. షెడ్యూల్ ఇదే..

**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం రేవంత్ రెడ్డి నవంబర్ 19న వరంగల్ లో పర్యటించనున్నారు. కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో పాటు ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభలో పాల్గొననున్నారు రేవంత్.

**రేవంత్ వరంగల్ షెడ్యూల్**

నవంబర్ 19న హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో మధ్యాహ్నం 2:30 గంటలకు వరంగల్ కు వెళ్తారు.

నవంబర్ 19న మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 3:10 ని వరకు కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం, కాళోజీ ఆర్ట్ గ్యాలరీ సందర్శన

3:20 గంటల నుంచి 3:55 ని. వరకు ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఇందిరా మహిళా శక్తి మేళాలోని స్టాల్స్ సందర్శన

3:55 ని. నుండి 5 గంటల వరకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభలో ప్రసంగించనున్న సీఎం రేవంత్ రెడ్డి




**బహిరంగ సభకు ముందే ఓరుగల్లుపై సీఎం వరాలు**

మామునూర్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి తొలిగిన ఆటంకాలు..

భూసేకరణకు 205 కోట్ల నిధులు విడుదల చేస్తూ జీ.వో జారీ చేసిన ప్రభుత్వం

కుడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం..

వరంగల్ సిటీ ఫ్యూచర్ డెవలప్మెంట్ ను దృష్టిలో పెట్టుకొని విజన్ 2041కు ప్రభుత్వం ఆమోదం

KUDA మాస్టర్ ప్లాన్ ను ఆమోదిస్తూ జీ.వో 202 జారీ

గ్రేటర్ వరంగల్ సిటీ అడ్మినిస్ట్రేషన్ టవర్ల నిర్మాణానికి రూ.32.50 లక్షల నిధులు మంజూరు..

ఇన్నర్ రింగ్ రోడ్డు పొడిగింపు

8.30కి.మీ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ.80 కోట్ల నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ

# నిజాయితీకి హ్యాట్సాఫ్: హైదరాబాద్‌లో రోడ్డుపై రూ.2 లక్షలు దొరికితే.. పోలీసులకు అప్పగించిన వ్యక్తి



**హైదరాబాద్ పెన్ పవర్:**నిజాయితీనా.. అది ఎక్కడా.. ఎలా ఉంటుంది అనే రోజులు.. కలికాలంలో నిజాయితీ ఇంకా బతికే ఉందా అని ప్రశ్నించే రోజులు.. ధర్మం ఇంకా ఈ భూమిపై నడుస్తుందా అనే ఆశ్చర్యపడుతున్న రోజులు.. ఇలాంటి రోజుల్లోనూ నీతి, నిజాయితీ మానుషుల్లో ఉందని.. ఆ నిజాయితీ ఇంకా హైదరాబాద్ రోడ్లపై కనిపిస్తుందని నిరూపించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నిజాయితీ వార్త పూర్తి వివరాల్లోకి వెళితే..

అతని పేరు సతీష్.. సికింద్రాబాద్ వాసి. 2024, నవంబర్ 18వ తేదీ.. సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వచ్చాడు. సికింద్రాబాద్ లాలాపేటలోని అయ్యప్పస్వామి ఆలయం మీదుగా రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్నాడు. సరిగ్గా అదే సమయంలో.. సతీష్ కు రోడ్డుపై అక్షరాల 2 లక్షల రూపాయల నోట్ల కట్టలు కనిపించాయి. రోడ్డుపై 10, 50, 100 నోట్లు అక్కడక్కడ కనిపించటం కామన్. ఎందుకంటే జేబులో నుంచి తీయటం.. పెట్టుకోవటం వంటి సమయంలో కింద పడుతుంటాయి. ఇక్కడ మాత్రం 2 లక్షల రూపాయలు.. నోట్ల కట్టల రూపంలో కనిపించాయి.

రోడ్డుపై దొరికిన 2 లక్షల రూపాయలను తీసుకున్న సతీష్.. వాటిని తన జేబులో పెట్టుకోలేదు. అటూ ఇటూ చూసి నొక్కేయనూ లేదు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ లీడర్ కిషోర్ యాదవ్ కు సమాచారం ఇచ్చారు. ఆయన సాయంతో.. నేరుగా లాలాపేట పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. జరిగిన విషయాన్ని పోలీసులకు వివరించి.. రోడ్డుపై దొరికిన నోట్ల కట్టలను లాలాపేట పోలీసులకు అందజేశారు సతీష్, కిషోర్ యాదవ్. వీరి నిజాయితీకి మెచ్చిన పోలీసులు.. వారిని అభినందించారు.

రోడ్డుపై ఈ 2 లక్షల రూపాయలు ఎవరు పోగొట్టుకున్నారు అనేది ఇంకా తెలియరాలేదు. డబ్బులు పోగొట్టుకున్న వారు లాలాపేట పోలీసులను సంప్రదించాలని కోరారు. అవసరం అయితే సీసీ కెమెరాలు పరిశీలించి విచారణ చేస్తామని.. డబ్బులు పోగొట్టుకున్నవారికి అందజేస్తామని చెబుతున్నారు లాలాపేట పోలీసులు.ఏదిఏమైనా హైదరాబాద్ కుర్రోళ్లల్లో ఇంకా నీతి, నిజాయితీ ఉందని.. హైదరాబాదీల్లో మానవత్వం ఉందని నిరూపించిన ఘటన ఇది. అందరూ అందర్నీ ఎందుకు ఉంటారు.. మనుషులందు పుణ్య పురుషులు లేరయ్యా అని ఊరికే అనలేదు కదా..

# అయ్యో హాసిని.. ఎంత పనిచేశావ్ తల్లీ.. భువనగిరిలో విషాద ఘటన






**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా: భువనగిరి పట్టణంలో హాసిని అనే విద్యార్థిని ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన కలకలం రేపింది. హాసిని హైదరాబాద్‌లో డిగ్రీ చదువుతోంది. నిఖిల్ అనే యువకుడు ఆత్మహత్యను ప్రేరేపించే విధంగా ఫోన్లో అసభ్యకరమైన పదజాలంతో ఫోన్‌కు మెసేజ్ పంపినట్లు తెలిసింది. ఈ మెసేజ్ చూసి తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లుగా పోలీసులకు హాసిని తండ్రి ఫిర్యాదు చేశాడు.సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగులో ఇదే తరహా ఘటన ఆగస్ట్, 2024లో జరిగింది. బీ ఫార్మసీ చదువుతున్న యువతికి ఇన్ స్టాగ్రామ్‌లో ఓ యువకుడు పరిచయమయ్యాడు..తర్వాత ప్రేమించమన్నాడు. .వెంటపడ్డాడు.. కాదన్నందుకు వేధించడం మొదలుపెట్టాడు. వేధింపులు ఎక్కువవ్వడంతో యువతి బిల్డింగ్ నాలుగో అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది.జిన్నారం సీఐ సుధీర్ కుమార్ కథనం ప్రకారం.. దోమడుగుకు చెందిన బీ ఫార్మసీ స్టూడెంట్ తేజస్విని (21)తో అదే గ్రామానికి చెందిన శ్రీహరి ఇన్‌స్టాగ్రామ్‌లో 5 నెలల క్రితం పరిచయమయ్యాడు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య ఫ్రెండ్లీ చాటింగ్ కొనసాగుతోంది. కొద్ది రోజులుగా ప్రేమిస్తున్నాంటూ తేజస్వినిని శ్రీహరి వేధించడం మొదలుపెట్టాడు. పెండ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడు. విషయం పెద్దల దృష్టికి వెళ్లడంతో పంచాయితీ పెట్టినా వేధింపులు ఆగలేదు. శ్రీహరి వేధింపులు ఎక్కువవ్వడంతో మనస్తాపానికి గురైన తేజస్విని తాను ఉంటున్న బిల్డింగ్ నాల్గో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. తల్లిదండ్రులు సురారంలోని ప్రైవేటు దవాఖానకు తరలించగా అప్పటికే మరణించినట్టు అక్కడి డాక్టర్లు చెప్పారు.

### అసలేం జరిగింది: మియాపూర్ లో

# అదృశ్యమైన అమ్మాయి మృతదేహం లభ్యం..



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లోని మియాపూర్ లో ఇటీవల అదృశ్యమైన అమ్మాయి ఐశ్వర్య మృతదేహం లభించింది. తుక్కుగూడలోని ప్లాస్టిక్ కంపెనీ పరిసరాల్లో అమ్మాయి మృతదేహం లభించినట్లు తెలిపారు పోలీసులు. నవంబర్ 8న ఐశ్వర్య అదృశ్యమైందంటూ ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు తుక్కుగూడలో అమ్మాయి మృతదేహం లభించినట్లు తెలిపారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేక్ అంజయ్య నగర్ కు చెందిన 17ఏళ్ళ ఐశ్వర్య కనిపించడం లేదంటూ ఆమె తల్లిదండ్రులు మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐశ్వర్యకు ఉప్పుగూడకు చెందిన ఓ యువకుడితో ఇన్స్టాగ్రామ్ లో పరిచయం ఉందని గుర్తించిన పోలీసులు విచారణ వేగవంతం చేశారు.ఈ క్రమంలో తుక్కుగూడలోని ఓ ప్లాస్టిక్ కంపెనీ పరిసర ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గుర్తించారు పోలీసులు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు మియాపూర్ పోలీసులు.

## సువర్ణభూమి ఇన్‌ఫ్రా డెవలపర్స్‌పై కంప్లయింట్స్.. డబ్బులు ఇవ్వటం లేదని బాధితుల ఆందోళన




**హైదరాబాద్ పెన్ పవర్:** సువర్ణ భూమి ఇన్ఫ్రా డెవలపర్స్.. టీవీ పెడితే చాలు యాడ్సే యాడ్స్.. సువర్ణ భూమిలో ప్లాట్ కొని మీ కలలను సాకారం చేసుకోండి.. మీ సొంతింటి కలను నెరవేర్చుకోండి.. ఇలా ఉంటాయి ఈ యాడ్స్. అంతేనా అప్పట్లో ప్రముఖ దివంగత దర్శకులు విశ్వనాథ్.. ఇప్పుడు మెగా హీరో రాంచరణ్ తో భారీ ఎత్తున ప్రచారం చేశారు. సువర్ణ భూమి ఇన్ఫ్రా డెవలపర్స్‌లో పెట్టుబడి పెట్టండి.. తరతరాలకు తరగని ఆస్తిని సొంతం చేసుకోండి.. అంటూ ఒకటే యాడ్స్ ఇచ్చాయి.. ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యిందా ఏంటీ అనే డౌట్స్ వస్తున్నాయి. అందుకు కారణం.. సువర్ణ భూమి ఇన్ఫ్రా డెవలపర్స్ రియల్ ఎస్టేట్ కంపెనీలో పెట్టుబడి పెట్టిన వారు.. తమ డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ కంప్లయింట్స్ చేయటం సంచలనంగా మారింది. సదరు సంస్థ ఎండీ శ్రీధర్‌పై పలువురు సాఫ్ట్ వేర్, రిటైర్డ్ ఉద్యోగులు హైదరాబాద్ సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఇన్వెస్ట్‌మెంట్ పేరిట తమను మోసం చేశారని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకొక్కరి నుండి రూ. 30 లక్షల నుండి కోటి రూపాయల వసూలు చేసినట్లు తెలిపారు. తమ సంస్థలో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే ఏడాదిన్నర తరువాత పెట్టిన పెట్టుబడి మొత్తంపై 25 శాతం ఎక్కువ చెల్లిస్తామని సంస్థ ఎండీ శ్రీధర్ హామీ ఇచ్చారని బాధితులు వాపోయారు. ఆ గడువు ముగిసినప్పటికీ, తిరిగి తమ డబ్బులు చెల్లించకుండా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సువర్ణభూమి ఇన్‌ఫ్రా డెవలపర్స్ సంస్థ ఎండీ శ్రీధర్‌పై కేసు నమోదు చేసి, తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను కోరారు.

# హైదరాబాద్‌లో దేవాలయం సమీపంలో భారీ పేలుడు

**పేలుడు ఘటనలో గాయపడిన పూజారి**

**విషయం తెలియడంతో ఘటనాస్థలికి పోలీసులు**

**పేలుడుకు గల కారణాలపై విచారణ**




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ శివారులోని ఓ దేవాలయం సమీపంలో సోమవారం నాడు భారీ పేలుడు చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆలయ పూజారి గాయపడ్డారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధి మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడ రోడ్డులో గల ప్రజాపతి శ్రీశ్రీశ్రీ యాదే మాత ఆలయం సమీపంలో ఈ పేలుడు జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పూజారి ఆలయం వెలుపల పేవ్‌మెంట్‌పై చెట్లను తొలగిస్తున్న సమయంలో ఈ పేలుడు చోటు చేసుకుంది. పూజారి సుగుమరాంను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఇది మార్వాడి సమాజ్‌కు చెందిన దేవాలయం. ఉదయం పదిన్నర గంటల సమయంలో పేలుడు సంభవించింది. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.విషయం తెలియగానే పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. బాంబ్ స్క్వాడ్ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించింది. పేలుడుకు గల కారణాలపై ఫోరెన్సిక్ బృందం విచారణ చేపట్టింది. ఆధారాలు సేకరించేందుకు పోలీసుల బృందాన్ని రంగంలోకి దించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి ఒకరు వెల్లడించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (రాజేంద్రనగర్) టి.శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ౧


## కబ్జా భూతం.. భక్షుకుంట, రేగులకుంట చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్

**హైదరాబాద్ పెన్ పవర్:**చందానగర్ పరిధిలోని రేగులకుంట, భక్షుకుంట చెరువులు కబ్జాకు గురయ్యాయన్న ఫిర్యాదుల మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వాటిని పరిశీలించారు. కబ్జాకు గురైన ల్యాండ్ వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భగా స్థానికులు.. ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని కొందరు వ్యక్తులు ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారని హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. అలా ప్రయివేట్ పరం కాకుండా చూడాలని ఆయన్ని కోరారు. రంగనాథ్ ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. స్థలం కబ్జా కాకుండా చూడాలని స్థానిక హైడ్రా అధికారులకు ఆదేశాలిచ్చారు. చెరువులతో పాటు వివిధ కాలనీల్లో పార్కుల కోసం, ఇతర ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాలను హైడ్రా కాపాడుతుందని రంగనాథ్ స్పష్టం చేశారు.రేగులకుంట చెరువులో నీటి స్వచ్ఛత గురించి హైడ్రా కమిషనర్ స్థానికులతో మాట్లాడారు. చెరువుల్లోకి మురుగు నీరు చేరకుండా మళ్లించిన తీరును ఆయన దగ్గరుండి పరిశీలించారు. తక్కువ ఖర్చుతో రెండు చెరువులను అభివృద్ధి చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఢిల్లీలో ఒక రోజు ఉంటే 49 సిగరెట్లు తాగినట్టే... మరి ఏపీ, తెలంగాణలో ఎంత?

- ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిన వాయు కాలుష్యం
- పరిశ్రమలు, వాహనాల రద్దీ ఉన్నచోట దారుణంగా పరిస్థితి
- ఏ రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందన్న దానిపై 'ఏక్యూఐ' వెబ్ సైట్ గణాంకాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత దారుణ పరిస్థితికి చేరింది. ఇప్పటికే ప్రాథమిక పాఠశాలలు మూసివేసి, పిల్లలకు ఆన్ లైన్ లో తరగతులు నడిపిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి మరింత దిగజారిందని, ఏక్యూఐ స్థాయిలు ఏకంగా 978కి చేరాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఢిల్లీలో ఒక రోజు (24 గంటలపాటు) ఉండి, ఆ వాయువులను పీల్చుకుంటే ఏకంగా 49 సిగరెట్లు తాగడంతో సమానమని పేర్కొంటున్నారు. గాలి కాలుష్యం, ఇతర వాతావరణ అంశాల సమాచారాన్ని అందించే 'ఏక్యూఐ డాట్ ఇన్' గణాంకాలు ప్రమాదకర పరిస్థితిని స్పష్టం చేస్తున్నాయని వివరిస్తున్నారు.

### ఏమిటీ ఏక్యూఐ?

గాలిలోని దుమ్ము, ధూళి (పీఎం 2.5, పీఎం 10) కలుషితాలు, విషపూరిత వాయువుల శాతాన్ని పరిశీలించి... గాలి నాణ్యతను నిర్ధారిస్తారు. దీనిని 'ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్)'గా పేర్కొంటారు. ఇది ఎంత ఎక్కువగా ఉంటే... గాలి నాణ్యత అంత దారుణంగా ఉంటుందన్న మాట.

దేశంలో ఏ రాష్ట్రంలో ఎంత 'ఏక్యూఐ' ఉందనే గణాంకాలను 'ఏక్యూఐ డాట్ ఇన్' వెబ్ సైట్ ప్రకటిస్తూ ఉంటుంది.

ఏక్యూఐ డాట్ ఇన్... సోమవారం (నవంబర్ 18న) మధ్యాహ్నం ఢిల్లీలో 978 ఏక్యూఐ నమోదైంది. ఇది ఎంత కాలుష్యం అంటే.. అక్కడి గాలిని 24 గంటల పాటు పీలిస్తే, 49 సిగరెట్లు తాగిన దానితో సమానం.

హర్యానా 631 ఏక్యూఐతో రెండో స్థానంలో ఉంది. అంటే 24 గంటల పాటు గాలి పీల్చితే 33 సిగరెట్లు తాగినదానితో సమానం అన్నమాట.

గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో బీహార్ (రోజుకు 10 సిగరెట్లు తాగినంత), ఉత్తర ప్రదేశ్ (9.5), ఒడిశా (7.5), బెంగాల్ (7.5), రాజస్థాన్ (7.5), పంజాబ్ (6.5), మధ్యప్రదేశ్ (5.5) తదితర రాష్ట్రాలు ఉన్నాయి.

దేశంలో లడక్, జమ్మూకాశ్మీర్, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు, ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రమే గాలి పరిశుభ్రంగా ఉన్నట్టు గణాంకాలు పేర్కొంటున్నాయి.

### తెలుగు రాష్ట్రాల పరిస్థితి ఏమిటి?

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఏక్యూఐ విషయానికొస్తే... ప్రాంతాలను బట్టి 65 నుంచి 130 వరకు ఉంటుంది. 'ఏక్యూఐ డాట్ ఇన్, ఇండియా ఇన్ పిక్సెల్స్' సంస్థల గణాంకాల ప్రకారం... తెలంగాణ, ఏపీలలో గాలి కాలుష్యం రోజుకు రెండు సిగరెట్లు తాగినదానితో సమానం.

### అంతటా కాలుష్యం ఉన్నట్టు కాదు

గాలిలో కలుషితాలు రోజులో వేర్వేరు సమయాల్లో వేర్వేరుగా ఉంటాయి. జనం, వాహనాల రద్దీ, ఫ్యాక్టరీలు పనిచేసే వేళల్లో ఎక్కువగా... అర్ధరాత్రి తర్వాత తక్కువగా ఉంటాయి.

ఏదైనా రాష్ట్రంలో ఏక్యూఐ ఎక్కువగా ఉంటే... అది రాష్టమంతటా ఉన్నట్టు కాదు. కేవలం సగటు మాత్రమే.

పెద్ద నగరాలు, పారిశ్రామిక ప్రాంతాలు ఉన్నచోట ఏక్యూఐ అత్యధికంగా ఉంటుంది. అడవులు, పూర్తి గ్రామీణ ప్రాంతాల్లో చాలా తక్కువగా ఉంటుంది.

ఉదాహరణకు తెలంగాణలోని హైదరాబాద్ లో... ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్ లో ఏక్యూఐ ఎక్కువగా ఉంటుంది. మిగతా చోట్ల తక్కువగా ఉంటుంది.

# ఫ్యాక్టరీలు ఉన్నచోట... మంచు ఎందుకు ఎక్కువగా కురుస్తుంది?

**హైదరాబాద్ పెన్ పవర్:**చలికాలంలో తెల్లవారుజామున స్వల్పంగా మంచు కురవడం సాధారణమే. ముఖ్యంగా విపరీతంగా పొగ మంచు కమ్ముకోవడం కూడా అందరికీ తెలిసిందే. అయితే భారీ పరిశ్రమలు, థర్మల్ పవర్ ప్లాంట్లు వంటివి ఉన్న చోట మాత్రం మంచు ఎక్కువగా కురుస్తుంటుంది. పొగ మంచు కూడా కాస్త దూరంలో ఏముందో కూడా కనిపించనంత ఎక్కువగా కమ్ముకుంటుంది. అక్కడి కొంతదూరం వెళ్లి చూస్తే... సాధారణంగానే ఉంటుంది.

### ధూళితో 'క్లౌడ్ గ్లాసియేషన్' పెరిగిపోయి...

ఇలా పరిశ్రమలు, ప్లాంట్లు ఉన్న చోట మంచు ఎక్కువగా కురవడంపై పలువురు శాస్త్రవేత్తలు నాసాకు చెందిన 'టెరా' పరిశోధక ఉపగ్రహం సాయంతో అధ్యయనం చేశారు. దూరదూరంగా ఉన్న కొన్ని పారిశ్రామిక ప్రాంతాల్లోని మేఘాల్లో, ఇతర ప్రాంతాల్లోని మేఘాల్లో జరిగే మార్పులను పరిశీలించారు. ఫ్యాక్టరీలున్న చోట మంచు ఎక్కువగా కురవడానికి వాటి నుంచి వెలువడిన ధూళి కారణమని... దాని వల్ల 'క్లౌడ్ గ్లాసియేషన్' ఎక్కువగా జరుగుతోందని తేల్చారు. శాస్త్రవేత్తలు గుర్తించిన వివరాల ప్రకారం...

ఫ్యాక్టరీలు, పవర్ ప్లాంట్ల నుంచి వెలువడే పొగ, అతి సన్నని ధూళి వాతావరణంలోకి చేరుతాయి. ఆ ప్రాంతంలో ఉన్న మేఘాలను ఆవరిస్తాయి.



మేఘాలలోని అతి చిన్న నీటి బిందువులకు ఆ ధూళి అతుక్కుంటుంది.

వాతావరణం పైభాగంలోని శీతల పరిస్థితి కారణంగా ఈ నీటి బిందువులు... అతి చిన్న మంచు స్ఫటికాలుగా మారుతాయి. ఇవి ఒకదానికొకటి అతుక్కుపోతుంటాయి.

ఇలా కాస్త పెద్ద మంచు స్ఫటికాలుగా మారాక... వాటి బరువు వల్ల కిందికి జారుతాయి.

ఇందులో కొంత పొగ మంచుగా గాలిలో నిలుస్తుంది. మరికొంత మంచులా కురుస్తుంది.

నిజానికి ఈ 'క్లౌడ్ గ్లాసియేషన్' ప్రక్రియ ధూళి లేకుండా కూడా జరుగుతుంది. కానీ ఫ్యాక్టరీలు ఉన్న చోట ధూళి కారణంగా మరింత ఎక్కువగా ఉంటుంది. అందుకే ఫ్యాక్టరీలు, ప్లాంట్లు ఉన్న చోట మంచు ఎక్కువగా కురుస్తుంది.

# ఎన్‌హెచ్‌ఆర్సీని ఆశ్రయించిన లగచర్ల రైతులు

**తమపై ప్రభుత్వం, తెలంగాణ పోలీసులు దాడి చేశారని ఫిర్యాదు**

**ఫార్మా కంపెనీకి భూమిలిచ్చే ప్రసక్తి లేదని వెల్లడి**

**గ్రామస్థులపై దాడి చేసి జైలుకు పంపించారని ఫిర్యాదు**

**హైదరాబాద్ పెన్ పవర్:**లగచర్ల ఫార్మా పరిశ్రమ భూసేకరణ నేపథ్యంలో, రైతులు జాతీయ మానవ హక్కుల సంఘాన్ని (ఎన్‌హెచ్‌ఆర్సీ) ఆశ్రయించారు. ఢిల్లీలో ఎన్‌హెచ్‌ఆర్సీని కలిసిన వారిలో లగచర్ల రైతులతో పాటు బీఆర్ఎస్ నేతలు కూడా ఉన్నారు. లగచర్ల రైతులు ఆ తర్వాత నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. తమపై ప్రభుత్వం, తెలంగాణ పోలీసులు దాడి చేశారంటూ ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.ఫార్మా కంపెనీకి తాము భూములు ఇచ్చే ప్రసక్తి లేదన్నారు. భూములు ఇవ్వబోమంటూ తాము తొమ్మిది నెలలుగా ధర్నా చేస్తున్నామని, కానీ పట్టించుకున్న వారు లేరన్నారు. పోలీసులు గ్రామస్థులపై దాడి చేసి జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడిచిపెట్టి తమకు న్యాయం చేయాలని కోరారు. లగచర్లలో ఫార్మా పరిశ్రమ వద్దన్న రైతులను పోలీసులు అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ నేతలు జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వం గిరిజనుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. గిరిజనులు భూమిని నమ్ముకొని జీవనోపాధిని పొందుతున్నారన్నారు. అలాంటి గిరిజనుల భూమిని ఫార్మా కంపెనీకి కట్టబెట్టాలని



చూస్తున్నారని మండిపడ్డారు.

గిరిజనులపై దౌర్జన్యం చేసి సంతకాలు చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి వాటిని సహించలేక కొంతమంది తిరగబడ్డారని, దీంతో అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్‌ను తొలగించి ఇళ్లలోకి జొరబడి మరీ గిరిజనులను కొట్టారని ఆరోపించారు. ఈ దాడులకు భయపడి చాలామంది గిరిజనులు అక్కడి నుంచి వెళ్లిపోయారని తెలిపారు. గిరిజనులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. తాము రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కూడా కోరామని బీఆర్ఎస్ నేతలు వెల్లడించారు.

**జాతీయ ఎస్టీ కమిషన్‌కు కాంగ్రెస్ నేతల వినతిపత్రం**

లగచర్ల ఘటనపై కాంగ్రెస్ నేతలు జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఓ వినతి పత్రం అందించారు. ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్, తదితరులు కమిషన్ సభ్యుడికి వినతిపత్రం అందించారు.

# నల్గొండ జిల్లాల్లో ర్యాగింగ్ కలకలం

**నల్గొండ, నవంబర్ 18, పెన్ పవర్:** ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా.. ర్యాగింగ్ భూతానికి మాత్రం చెక్ పడడం లేదు. ఏదో ఒక చోట వెలుగు చూస్తూనే ఉంటుంది. ముఖ్యంగా మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో ఈ ర్యాగింగ్ భూతం విద్యార్థులను వెంటాడుతోంది. తాజాగా నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం సృష్టించింది.నల్లగొండ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అనుబంధంగా 2019లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రతి ఏటా 150 మంది విద్యార్థులు చేరుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నల్లగొండ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ భూతం కలకలం సృష్టించింది. మెడికల్ కాలేజీలో చదువుతున్న కేరళ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు.. తాము చెప్పిన పనులు చేయాలంటూ వేధించి ర్యాగింగ్ కు పాల్పడ్డారని కాలేజీ ప్రిన్సిపల్ కు ఫిర్యాదు చేశారు. 15 రోజుల క్రితం జరిగిన ఈ ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపల్ విచారణకు ఆదేశించారు.విచారణ చేపట్టిన యాంటీ ర్యాగింగ్ కమిటీ జూనియర్ డాక్టర్, ముగ్గురు వైద్య విద్యార్థులు మద్యం మత్తులో ర్యాగింగ్ చేశారంటూ జిల్లా కలెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కు నివేదిక ఇచ్చింది. దీంతో ర్యాగింగ్ కు పాల్పడిన 2020 బ్యాచికి చెందిన ఇద్దరు వైద్య విద్యార్థులను ఆరు నెలలు, 2023 బ్యాచ్ కు చెందిన విద్యార్థికి నెల, జూనియర్ డాక్టర్ ను మూడు నెలలు సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

# గిరిజనులే లక్ష్యంగా బీఆర్ఎస్ లగచర్ల

**మహబూబ్ నగర్, నవంబర్ 18, పెన్ పవర్:**లగచర్ల ఘటనతో గిరిజన వర్గాలతో మమేకం అయ్యేలా ప్లాన్ అమలు చేస్తోందని తెలుస్తోంది. బాధితులకు అండగా ఉండేలా గులాబీ పార్టీ కార్యాచరణను అమలు చేస్తుందని టాక్ వినిపిస్తోంది.దాదాపు ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులు గులాబీ పార్టీపై ఆగ్రహంతో వ్యవహరించారు. గిరిజన ప్రభావం ఎక్కువగా ఉండే అసెంబ్లీ నియోజకవర్గాల్లో గులాబీ పార్టీ అభ్యర్థులు ఎక్కడా గెలవలేదు. పార్లమెంటు ఎన్నికల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి. గిరిజన ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీకి పెద్దగా మద్దతు లభించలేదు. రెండు విడతలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. తండాలను గ్రామ పంచాయితీలుగా గుర్తించి గిరిజన వర్గాలకు చేరువయ్యామని భావించింది. కానీ, ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో లంబాడీ సామాజికవర్గంలో మెజార్టీ గిరిజనులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారని ఫలితాలను విశ్లేషించిన బీఆర్ఎస్ పార్టీ అంచనాకు వచ్చింది.కొత్త ప్రభుత్వ ఏర్పడిన సరిగ్గా ఏడాదిలోపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో గిరిజనుల భూసేకరణపై రగడ చోటు చేసుకోవడంతో దీన్ని తమకు అనుకూలంగా మలుచుకునేలా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూసేకరణ చేయడాన్ని బీఆర్ఎస్ ముందు నుంచి తప్పు పడుతూ వస్తోంది. నగర శివారులో ముచ్చర్ల ప్రాంతంలో ఫార్మా సిటీ ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం భూసేకరణ జరిపినా.. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ఫార్మా విలేజ్ ల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా క్లస్టర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదంటోంది బీఆర్ఎస్.ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో భూసేకరణ అంశం తీవ్ర వివాదంగా మారింది. భూసేకరణ కోసం వెళ్లిన అధికారులపై దాడి జరిగింది. దీంతో రాష్ట్ర రాజకీయం ఇప్పుడీ అంశం చుట్టూ తిరుగుతోంది. ఈ ఘటన బీఆర్ఎస్ నేతల కుట్రలతోనే జరిగిందని కాంగ్రెస్ ఆరోపించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడంతోనే ప్రజలు తిరుగుబాటు చేశారని బీఆర్ఎస్ నేతలు ఎదురుదాడికి దిగారు.కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని.. అధికారులపై దాడి ఘటనలో ప్రధాన సూత్రధారుడిగా గుర్తించిన పోలీసులు ఇప్పటికే రిమాండ్ చేశారు. ఇక, ఈ అంశాన్ని గులాబీ పార్టీ కూడా సీరియస్ గా తీసుకుంది. ఈ వ్యవహారంపై జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై పోరాటం చేసేందుకు ఇదొక అస్త్రంగా గులాబీ పార్టీ భావిస్తోంది.

# పంజాబ్ సింగర్ దిల్జిత్ సింగ్‌పై తెలంగాణలో కేసు నమోదు

**నిబంధనలు ఉల్లంఘించారంటూ కేసు నమోదు**

**కేసు నమోదు చేసిన ఆర్జీఐ పోలీసులు**

**మూడ్రోజుల క్రితం కాన్సెర్ట్ షోలో పాల్గొన్న దిల్జిత్ సింగ్**




**హైదరాబాద్ పెన్ పవర్:**పంజాబ్ సింగర్ దిల్జిత్ సింగ్‌పై తెలంగాణలో పోలీసులు కేసు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించారంటూ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్(ఆర్జీఐ) పోలీసులు ఈ కేసును నమోదు చేశారు. మూడు రోజుల క్రితం (15వ తేదీన) శంషాబాద్ నోవాటెల్ వద్ద దిల్జిత్ సింగ్ కాన్సెర్ట్ షోలో పాటలు పాడారు.ఈ షో నిర్వహణకు ముందే రంగారెడ్డి జిల్లా పోలీసులు దిల్జిత్ సింగ్‌కు నోటీసులు ఇచ్చారు. డ్రగ్స్ మద్యం, హింసను ప్రోత్సహించేలా ఈ షో ఉండకూడదని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. దిల్జిత్ సింగ్ గత అక్టోబర్‌లో ఢిల్లీలోని జేఎన్‌యూలో నిర్వహించిన కాన్సర్ట్ షోలో డ్రగ్స్, మద్యం, హింసను ప్రేరేపించేలా పాటలు పాడారంటూ చండీగఢ్‌కు చెందిన ప్రొఫెసర్ ఒకరు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు నోటీసులు జారీ చేశారు.

**నోటీసులపై దిల్జిత్ సింగ్ ఆగ్రహం**

గత శనివారం నిర్వహించిన మ్యూజిక్ కాన్సర్ట్ షోకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తాను పాడిన లెమొనేడ్ పాటలో "తైను తేరీ కోక్ చ పంసంద్

ఆ లెమొనేడ్" అని పాడారు. ఒరిజినల్‌గా కోక్ స్థానంలో దారు అంటే మద్యం అనే పదం ఉండాలి. ఇక మరో పాట ఫైవ్ స్టార్‌లో కూడా లిరిక్స్ మార్చి పాడారు.

షో సందర్భంగా అక్కడికి వచ్చిన అభిమానులనుద్దేశించి దిల్జిత్ సింగ్ మాట్లాడారు. విదేశాల నుంచి వచ్చి పాడే సింగర్లపై ఎలాంటి ఆంక్షలు విధించరని, కానీ తనపై మాత్రం తెలంగాణ ప్రభుత్వం ఆంక్షలు విధించిందని వాపోయారు. ఒక ఆర్టిస్ట్ ఇంత దూరం వచ్చి అభిమానులను అలరించే సంగీత విభావరిలో పాల్గొని మంచి పాటలు పాడితే ప్రభుత్వాలు ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. భగవంతుడు తనతో ఉన్నాడని, ఇలాంటి ఆంక్షలు తననేమీ చేయలేవన్నాడు. గుజరాత్ లాగా ప్రతి రాష్ట్రం మద్యంను బ్యాన్ చేయాలని సవాల్ చేశారు. అప్పుడు పాటలు పాడవద్దని ఆంక్షలు విధించాలన్నారు.

# రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి

**కరీంనగర్, నవంబర్ 18, పెన్ పవర్:**
తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా ఈ ఏడాది 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయింది. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీరు లేకపోయినా రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి అయిందని తేలింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్లనే రాష్ట్రంలో వరి ఉత్పత్తి పెరిగిందని ప్రచారం చేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడేం సమాధానం చెబుతారన్నది ప్రశ్న. గతంలో కోటి 46 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి రాగా ఈ ఏడాది 66.77 లక్షల ఎకరాల్లో కోటి 53 లక్షల టన్నుల ధాన్యం దిగుబడితో అసలు కాళేశ్వరానికి, వరి ఉత్పత్తికి సంబంధమే లేదన్నది తెలంగాణ ప్రజలు, రైతులకు క్లారిటీ వచ్చింది. సో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను దాటేసి మరీ ఉత్పత్తి సాధిస్తోంది తెలంగాణ. ధాన్యం దిగుబడిలో దేశంలోనే నెంబర్ వన్ గా ఎదిగింది.రైతులు శ్రమజీవులు. ఏదైనా అనుకుంటే లక్ష్యాన్ని సాధిస్తారు. వరి వేస్తే ఉరే.. సన్నాలు వస్తే అంతే సంగతి అని బెదిరించడం కాదు.. ఎలా చేస్తే బాగుంటుందో విడమరిచి చెబితే రికార్డులు వారంతట వారే సృష్టిస్తారనడానికి ఈ ఏడాది ధాన్యం ఉత్పత్తే నిదర్శనం. సన్న రకాల సాగు 25 లక్షల ఎకరాల నుంచి 40లక్షలకు పెరగడానికి ప్రభుత్వ చర్యలే కారణం. అలాగే దొడ్డు రకం వరి సాగు 41 లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే కాదు బోనస్ కోసం ఇప్పటికే 33 కోట్ల రూపాయలు విడుదల కూడా చేశారు.అటు ఎఫ్సీఐ కూడా పారాబాయిల్డ్ రైస్ కొనబోమని తేల్చేసింది. సో ఈ పరిస్థితుల్లో రైతులు దొడ్డు బియ్యం పండించినా పెద్దగా ఉపయోగం ఉండదన్న ఉద్దేశంతో సన్నాలకు బోనస్ ప్రకటించి ఆ దిశగా రైతులను మళ్లించింది. దిగుబడులు తక్కువగా ఉన్నా.. తెగుళ్ల బెడద ఉన్నా సన్నాలే పండించారు రైతు. కారణం దొడ్డు బియ్యానికి పెద్దగా డిమాండ్ లేకపోవడమే. దాన్ని రైతులకు అర్థమయ్యేలా వివరించడంలో రేవంత్ సర్కారు సక్సెస్ అయింది. నమ్మకం కలిగించడం అంటే ఇదీ. గతంలో కేసీఆర్ మాత్రం వరి వేస్తే ఉరే అన్నారు. సన్నాలు వేస్తేనే కొంటామన్నారు. రైతులను ఒప్పించడం ఇలానా అన్న ప్రశ్నలు అప్పట్లో వచ్చాయి.ఇక ధాన్యం కొనుగోళ్లపైనా గత సర్కార్ హయాంలో చాలా గొప్పలు చెప్పుకున్నారు. కరోనా టైంలో అయితే దేశంలోనే ఎక్కడా లేనివిధంగా కొన్నామన్నారు. ఇప్పుడు ప్రభుత్వం కొంటున్నా సరే.. ఏమీ లేదు అంతా తుస్సే అని ప్రచారం చేస్తుండడంపై మంత్రులు ఫైర్ అవుతున్నారు. గత ఏడాది ఈ టైంలో 9.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే..



ఈ ఏడాది 9.58 లక్షలు మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగింది కూడా. సో మ్యాటర్ ఏంటంటే.. కిలో బియ్యం ఉత్పత్తికి 5000 లీటర్ల నీరు అవసరం. మరి ఈ నీళ్ల ఎక్కడి నుంచి వచ్చాయి? అన్నిటినీ మందు కాళేశ్వరమే అని చెప్పుకున్నారు కదా.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లేకపోయినా, రిజర్వాయర్లను నింపకపోయినా.. ఎలా పండిందన్న పాయింట్ తో బీఆర్ఎస్ కు కౌంటర్ వేస్తున్నారు మంత్రులు.గతంలో వరి ఎక్కడ పండినా అది కాళేశ్వరం ఘనతే అని చెప్పుకున్న బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు పండిన రికార్డు ధాన్యం ఉత్పత్తికి ఇచ్చే జవాబు ఏంటన్న ప్రశ్నలు వస్తున్నాయి. కిలో బియ్యం ఉత్పత్తికి 5 వేల లీటర్ల నీరు అవసరం. ఇవన్నీ ఎక్కడి నుంచి వచ్చాయి? రిజర్వాయర్ గేట్లు ఎత్తేసే ఉన్నాయి. ఎత్తిపోతలు జరగలేదు. అయినా మ్యాజిక్ ఎలా జరిగింది? ఇన్నాళ్లూ కాళేశ్వరం పేరు చెప్పి మభ్యపెట్టారా అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.గత ప్రభుత్వ హయాంలో మాటకు ముందు కాళేశ్వరం. మాటకు వెనుక కాళేశ్వరం అన్నట్లుగా పరిస్థితి ఉండేది. కాళేశ్వరం వల్లే కోటి ఎకరాల్లో సాగంటూ డబ్బా కొట్టుకున్న పరిస్థితి. నిజానికి కోటి ఎకరాలకు నీరు చేరదని, ఇవ్వడం అసాధ్యమని కేసీఆర్ సహా అందరికీ తెలుసు. కానీ రైతులను మభ్యపెట్టొచ్చు అన్న కాన్సెప్ట్ తో వెళ్లారన్న పాయింట్ తెరపైకి వస్తోంది. కాళేశ్వరం లేకపోతే ధాన్యం ఉత్పత్తి పెరిగేది కాదని చెప్పుకున్న గులాబీ లీడర్లు ఇప్పుడు రికార్డు స్థాయి ధాన్యం ఉత్పత్తికి జవాబేమిస్తారన్న ప్రశ్నలైతే వస్తున్నాయి.కాళేశ్వరం కలరింగ్ తో 13 జిల్లాలు, 31 నియోజకవర్గాలు, 121 మండలాలు 1698 గ్రామాలకు లబ్ది అంటూ ఆహా ఓహో అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ఆనకట్టలు, 22 లిఫ్టులు, 21 భారీ పంప్ హౌస్‌లు, సొరంగ మార్గాలు వీటన్నింటిని 36 నెలల టైంలోనే పూర్తి చేశామని బీఆర్ఎస్ అప్పట్లో క్లెయిమ్ చేసుకుంది. హడావుడిగా పనులు చేసిన శ్రద్ధ?, పంటలకు నీళ్లివ్వడంలో మాత్రం లేకుండా పోయిందన్న విమర్శలు ప్రాజెక్టు కుంగడంతో మరింత పెరిగాయి. 28 ప్యాకేజీలు, 7 మెగా లింకులతో నిర్మించిన కాళేశ్వరానికి లక్ష కోట్లు ఖర్చయింది. పైగా అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి కట్టారు. ఇంత చేస్తే కాళేశ్వరం చుక్క నీరు లేకపోయినా వరి ధాన్యం ఎలా పండిందన్నదే అసలు పాయింట్.నా చేను దాకా నీరు రావాలనేది ప్రతి రైతు ఆకాంక్ష. రైతుల ఉద్వేగాలకు గాలం వేసి కాళేశ్వరం కట్టడంలో సక్సెస్ అయిన కేసీఆర్.. అదే మేడిగడ్డ కుంగడం ఓటమికి కారణమైంది. కాళేశ్వరం ప్రపంచంలోనే భారీ ఎత్తిపోతల పథకం. ఇంజనీరింగ్? మార్వెల్. కేసీఆర్ ?అపర భగీరథుడు, ఆయనే కాళేశ్వరం చీఫ్? ఇంజనీర్, కాళేశ్వరం మోటార్లు బాహుబలి మోటార్లు అని అంతా ఆహా ఓహో అన్నారు. కానీ ఏమైంది? మేడిగడ్డ కుంగింది. అన్నారం, సుందిళ్లలో బుంగలు పడ్డాయి. గతంలో వరదలకు బాహుబలి మోటార్లు మునిగిపోయాయి. దీంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ అంతా ఓ స్క్రాప్ మాదిరిగా తయారైందన్న విమర్శలు మరింత పెరుగుతున్నాయి.ప్రాణహిత తుమ్మిడిహెట్టిని కాదని కాళేశ్వరం కట్టారు. ఇది సుస్థిర ప్రాజెక్ట్? అసలే కాదు అని చాలా మంది మొత్తుకున్నారు. కానీ కేసీఆర్ ఎవ్వరి మాట కూడా లెక్కచేయలేదు. అద్భుతాలు సృష్టిస్తానన్నారు. కాళేశ్వరం కట్టారు. వరి దిగుబడి పెరగడానికి కారణం అదే అన్నారు. కానీ ఇప్పుడు కాళేశ్వరం పూర్తిగా చేతులెత్తేసినా సరే మన రైతులు అద్భుతాలు సృష్టించారు. కడెం ప్రాజెక్టు వరద గేట్ల సామర్థ్యం రెండున్నర, మూడు లక్షల క్యూసెక్కులే కానీ.. ఆరున్నర లక్షల క్యూసెక్కుల దాకా వరదను తట్టుకొని నిలబడింది. అదే మేడిగడ్డ చేతులెత్తేసి కుంగిపోయింది. ఇదే ప్రాజెక్టు తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించి ఉంటే ఇంత విధ్వంసం ఉండేది కాదన్న వాదనను ఎంతో మంది వినిపించారు. రెండు మూడు దశలు దాటి ఎత్తిపోతలు ఎంతమాత్రం అనువైనవి కావు. అయినా నమ్మించారు. కానీ ఏం జరిగింది. ఇప్పుడు మేడిగడ్డలో నీళ్లు లేవు. అన్నారం సుందిళ్లలోనూ లేవు. అయినా పంటలు ఇంకా రికార్డు స్థాయిలో పండాయని గుర్తు చేస్తున్నారు హస్తం నేతలు.కేసీఆర్ హయాంలో పదే పదే కాళేశ్వరం ద్వారా కోటి ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యమని చెప్పుకునే వారు. నిజానికి అన్ని ఎకరాలకు ఆ స్థాయిలో నీటిని ఎత్తిపోసి ఇవ్వాలంటే కరెంట్ బిల్లులకే రాష్ట్ర ఖజానా ఖాళీ అవుతుందని కేసీఆర్ సహా అందరికీ తెలుసు. సో కాళేశ్వరంతోనే ధాన్యం దిగుబడులు అంటూ పైపైన చెబుతూ మభ్యపెట్టారా అన్న విమర్శల్ని కాంగ్రెస్ నేతలు వినిపిస్తున్నారు. ప్రస్తుతం కాళేశ్వరం నడిస్తే నష్టం, నడవకపోయినా నష్టమే. ఎందుకంటే నడిస్తే కరెంట్ బిల్లుల రూపంలో నష్టం, నడవకపోతే భారీ వడ్డీలకు తెచ్చిన అప్పులకు మిత్తీలు కట్టడం భారం. ఇదో లాజిక్ లెస్ ప్రాజెక్టుగా మారిపోయింది. ఈ ఎత్తిపోతలు లేకుండానే రైతులు వరి ధాన్యం అందులోనూ సన్నాలు రికార్డు స్థాయిలో పండించిన విషయాలను ప్రస్తావిస్తున్నారు.కాళేశ్వరం కింద నీళ్లు ఉన్నాయి కాబట్టి వరి వేయండి, ధాన్యాన్ని ఇంటర్నేషనల్ మార్కెట్?లో అమ్ముతాం అని గత ప్రభుత్వ హయాంలో హామీలు ఇచ్చారు. కానీ వాస్తవంలో అలా జరగలేదు. ఇప్పుడు రేవంత్ సర్కార్ హయాంలో మాత్రం రైతులకు ఏవేవో ఆశలు కల్పించకుండా వాటిని ప్రభుత్వ వసతి గృహాల్లో పిల్లలకు, రేషన్ షాపులు, గురుకులాలు, హాస్టళ్లలో పంపిణీ చేస్తామని చెప్పడం ద్వారా రైతుల్లో నమ్మకాన్ని కల్పించారు. అందుకే కష్టనష్టాలు ఉన్నా సన్నాలు సాగు చేశారు రైతులు. అందుకు తగ్గ ప్రతిఫలం అందుకుంటున్నారు. సో కాళేశ్వరం సంగతి వట్టి మాటే అని పదే పదే తేలుతున్నా.. ఇప్పుడు మరోసారి అందరికీ అర్థమయ్యేలా ఆ ప్రాజెక్టు వినియోగంలో లేకపోయినా రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు రావడం కీలకంగా మారింది.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరత పరిచే కుట్ర నడుస్తోంది

**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ నేతలు డాక్టర్ రాంచందర్ నాయక్, బలరాం నాయక్, బాలు నాయక్ సోమవారం నాడు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ను కలిసారు. లగచర్లలో గిరిజన ప్రజలపై జరిగిన ఘటనపై వినతి పత్రం ఇచ్చి, వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని అస్థిరత పరిచే కుట్ర చేస్తున్నారు.బీఆర్ఎస్ దుష్ట పాలనలో వేములఘాట్లో రైతు ఆత్మార్పణ, రైతులకు సంకెళ్లు,దళితులను ట్రాక్టర్తో తొక్కించిన ఘటనలు మరిచారా? రైతుల సమస్యలు వినడానికి, పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.రాష్ట్ర ప్రభుత్వాన్నిపరి పాలనను అస్థిరత పరచాలన్న కుట్ర జరుగుతోం దని,అధికారం కోల్పోయామన్న అక్కసుతో అమాయకులైన రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని బి ఆర్ ఎస్ ప్రయత్నిస్తోందని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ గారికి తెలిపారు .చిల్లర, అవకాశవాద,కుట్రపూరిత రాజకీయాలతో మనుగడ సాగించలేరనే విషయాన్ని బిఆర్ఎస్ గుర్తించాలని హితవు పలికారు.పార్టీ ఉనికి కోసం అమాయక రైతులను బలిపెట్టవద్దని ఆ పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు.లగచర్లలో

ప్రజలు,అక్కడి రైతుల సమస్యలు తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్తో సహా అధికారులు వెళ్లినపుడు,ఎలాంటి చర్చకు ఆస్కారం ఇవ్వకుండానే దాడికి పాల్పడడం నీచం,అత్యంత హేయమైన చర్య.జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై రాళ్లు, కర్రలతో దాడి చేశారంటే దానివెనుక భారీ కుట్ర కోణం దాగి ఉందని అర్థమవుతుంది.రైతులు తమ సమస్యలను చెప్పుకోవడానికి ,స్థానికుల సమస్యలను వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్ప టికీ ఈలాంటి కుట్రపూరితచర్యలకు పాల్పడడం దుర దృష్టకరం.రైతులను

నష్టపెట్టాలన్నది ఈ ప్రభుత్వ ఉద్దేశం కాదు,వారి సమస్యలను వినడా నికి,ప రిష్కరించడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది.ప్రజాస్వామ్య యుతంగా వెళ ్తుంది .రైతులు ముసుగులో అధికారులను చంపే ప్ర య త్నం చేయడం మంచిపద్ధతి కాదు.సంఘటను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంటుందని అన్నారు.